ఆంధ్రజ్యోతి
**

ANDHRAJYOTHY



హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.144	209	238
సూర్యాపేట	రూ.130	200	230
నల్లగొండ	రూ.144	209	238

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 । కనిష్ఠం 21.0

ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో విద్య, వైద్య రంగాలకే ప్రాధాన్యం దక్కింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు ఆరు గ్యారెంటీలకు ఈ బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించారు. రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2లక్షల పరిమితితో రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. చేనేత కార్మికులకు ఊరట కలిగించేలా వారి వస్త్రాలను ప్రభుత్వం కొనుగోలుచేసేందుకు నూతన పాలసీని రూపొందించనున్నట్లు ప్రకటించారు. మొత్తంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అయినా, ప్రధాన రంగాలను దృష్టిలో ఉంచుకొని కేటాయింపులు జరిగాయని పలువురు విశ్లేషిస్తున్నారు.

– (ఆంధ్రజ్యోతి ప్రతినిధి,నల్లగొండ)



ఆరు గ్యారెంటీలకే పెద్దపీట

విద్యారంగం బలోపేతానికి ప్రత్యేక నిధులు



ప్రతీ మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్‌స్కూల్స్ ఏర్పాటు చేస్తామని భట్టి ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు, హాస్టళ్లకు నూతన సొంత భవనాల నిర్మాణానికి ఈ బడ్జెట్‌లో భారీగా నిధులిచ్చారు. ప్రతీపాఠశాలలో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా ఐటీఐ కళాశాలల్లో ఉపాధి కల్పన కోర్సులు ప్రవేశపెట్టనున్నారు. అందుకు పైలట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో 65 ఐటీఐలను అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఆధునిక కోర్సుల నిర్వహణకు ఎంపికచేయనున్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు ఉపాధి దక్కుతుందని మంత్రి వెల్లడించారు.

- విద్యారంగంలో సంస్కరణల దిశగా బడ్జెట్ కేటాయింపులు
- గురుకులాలు, హాస్టళ్లకు సొంతభవనాలకు నిధులు
- ఉద్యోగ కల్పన కేంద్రాలుగా ఐటీఐల మార్పు
- రైతాంగానికి వరాల జల్లు
- అధికార, ప్రతిపక్షాల భిన్న స్పందనలు

గ్యారెంటీల అమలుకే ప్రాధాన్యం

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల అమలుకే ఈ బడ్జెట్‌లో రూ.53,196కోట్ల నిధులు కేటాయించడం గమనార్హం. 200 యూనిట్ల విద్యుత్ వినియోగదారులకు గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందించనున్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ కొనసాగుతుందని ఆర్థికశాఖ మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని తిరిగి అమలులోకి తీసుకురానున్నారు. అన్ని ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బందిని నియమించడం ద్వారా మారుమూల ప్రాంతాల్లో సైతం ఆధునిక వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోనున్నారు. గ్రామీణ పేదలకు సైతం నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తేవడమే లక్ష్యమని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.10లక్షల పరిమితికి పెంచామని అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి భట్టి ప్రకటించారు.


రైతులను ఆకర్షించే పథకాలు



రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీని త్వరలో అమలుచేస్తామని భట్టి ప్రకటించారు. అదేవిధంగా రైతుబంధు పథకాన్ని సమీక్షించున్నారు. పెట్టుబడిదారులు, రియల్ వ్యాపారులు కొనుగోలు చేసిన భూములకు రైతుబంధు ఇచ్చేది లేదని తేల్చారు. అర్హులైన రైతులందరికీ ఎకరాకు ఏడాదికి రూ.15వేల పెట్టుబడిసాయాన్ని రైతుభరోసా కింద అందించనున్నారు. కౌలురైతులకు సైతం రైతుభరోసా, రైతుబీమా వర్తింపజేయనున్నారు. ధరణి పోర్టల్‌లో అవకతవకలపై నియమించిన నిపుణుల కమిటీ నివేదిక వచ్చాక రెవెన్యూశాఖను ప్రక్షాళనచేస్తామని అసెంబ్లీ సాక్షిగా ఆర్థిక మంత్రి పేర్కొనడంతో ధరణి పోర్టల్ రూపురేఖలు మారనున్న విషయం స్పష్టమవుతోంది. ప్రధాని ఫసల్‌బీమా యోజనతో కలిపి రైతులకు పంటల బీమా పథకాన్ని అమలు చేయనున్నారు.

మూసీ ప్రక్షాళన ప్రాజెక్టుకు రూ.1,000కోట్లు

హైదరాబాద్, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అత్యధిక భాగం ప్రవహించే మూసీ నది ప్రక్షాళనకు థేమ్సనది తరహాలో రివర్‌ఫ్రంట్ బోర్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ఆర్థికశాఖ మంత్రి భట్టి తెలిపారు. అందుకోసం ప్రాథమికంగా రూ.1,000కోట్లు కేటాయించామని ప్రకటించారు.





పంచాయతీల స్వయం పాలనకు గ్రీన్‌సిగ్నల్

గ్రామపంచాయతీల బలోపేతానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆర్థిక మంత్రి ప్రకటించారు. పంచాయతీలు స్వయం సమృద్ధి కేంద్రాలుగా ఎదిగేందుకు అవసరమైన అన్నిరకాల సహాయ, సహకారాల్ని అందిస్తామని తెలిపారు. గ్రామస్వరాజ్యం నినాదానికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.


ఇది ప్రజా బడ్జెట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రజాబడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం బడ్జెట్‌లో కేటాయింపులు భారీగా జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యం దక్కింది. ప్రజలతో ఎంపికైన ప్రజాప్రభుత్వంలో గతానికి భిన్నంగా పెద్ద మొత్తంలో కేటాయింపులు చేయడం హర్షనీయం. ప్రజలు కోరుకున్నవిధంగా బడ్జెట్ ఉంది.

- కె.శంకర్‌నాయక్, డీసీసీ నల్లగొండ అధ్యక్షుడు

పేదలను విస్మరించిన బడ్జెట్



ఎంతో గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బడ్జెట్ కేటాయింపుల్లో ప్రజలను మోసం చేసింది. పేద వర్గాలకు, బడుగు, బలహీనవర్గాలకు ప్రాధాన్యం ఇచ్చే ఎలాంటి పథకాలు, కేటాయింపులు లేకపోవడం శోచనీయం. రైతాంగాన్ని మోసం చేసే ప్రకటనలే తప్ప రుణమాఫీ, రైతుబంధుపై ఎలాంటి స్పష్టమైన కేటాయింపులు చేయలేదు. మొత్తానికి పేరుగొప్ప ఊరుదిబ్బలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయి.

- రవీంద్రకుమార్, బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు

బడ్జెట్ అంకెల గారడీ



రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడీ మాత్రమే. రుణమాఫీపై ఏమాత్రం స్పష్టత ఇవ్వలేదు. రుణమాఫీకి నిధులు కేటాయించలేదు. వ్యవసాయరంగం నిధుల్లో కోత పెట్టారు. ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేసేలా బడ్జెట్‌ను రూపొందించలేదు. ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారు. ప్రజలను వంచించే విధంగా బడ్జెట్ ఉంది.

- నాగం వర్షిత్‌రెడ్డి, బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు

ప్రజా సంక్షేమానికి ఖర్చు చేయాలి



రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయింపులను ప్రజా సంక్షేమానికి ఖర్చు చేయాలి. గత ప్రభుత్వం మాదిరిగానే వెనుకబడిన ప్రాంతాలను ఈ ప్రభుత్వం విస్మరించినట్టు కన్పిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ఉన్న చిత్తశుద్ధి మిగిలిన సమస్యలపై లేదు. రుణమాఫీ, రైతుబంధు, రైతుభరోసా ఎప్పటి వరకు అమలు చేస్తారో చెప్పలేదు.

- ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి

ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలి



పభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉంది. బడ్జెట్‌లో కేటాయింపులకు అనుగుణంగా ఖర్చు చేయాలి. వ్యవసాయరంగం కోసం పెట్టుబడులు మరింత పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయరంగంపై ప్రభుత్వం దృష్టి సారించాలి. ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి.

- కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, టీడీపీ నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు

రాష్ట్ర బడ్జెట్ ఆశాజనకం



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఆశాజనకంగా ఉంది. ప్రభుత్వం ఇచ్చిన హామీలపై బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.28వేల కోట్లు కేటాయించడం హర్షనీయం. జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల పథకాల్లో భాగంగా చర్లగూడెం రిజర్వాయర్, బ్రాహ్మణవెల్లంల ఉదయసముద్రం సత్వరమే పూర్తిచేస్తే జిల్లా సస్యశ్యామలమవుతుంది.

- నెల్లికంటి సత్యం, సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి

ఆత్మహత్యలపై స్పందనేదీ? : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



భవ్యశ్రీ, వైష్ణవి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రవీణ్‌కుమార్

●7లో..

యాదగిరిక్షేత్రంలో దిద్దుబాటు చర్యలు



డార్మెటరీ హాల్ కోసం దర్శన క్యూకాంప్లెక్స్ మెట్లదారిని తెరిచిన అధికారులు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 10: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో దిద్దుబాటు చర్యలను అధికారులు ఆరంభించారు. ఆలయ ఉద్ఘాటన జరిగి దాదాపు రెండేళ్లు పూర్తి కావస్తున్నా క్షేత్రంలో భక్తుల మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ఏ మాత్రం దృష్టి సారించలేదని, దీంతో ఇష్టదైవాల దర్శనాలకు వచ్చిన యాత్రాజనులు ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు గత ఏడాది డిసెంబరు నెలలో యాదగిరిక్షేత్రాన్ని దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ అనిల్‌కుమార్ సందర్శించి సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని దేవస్థాన అధికారులను ఆదేశించారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వివిధ శాఖల అధికారులతో కలిసి యాదగిరికొండపై పలు ప్రాంతాల్లో కలియదిరిగి పరిశీలించి పోలీసు, రెవెన్యూ, ఆర్అండ్‌బీ, దేవాదాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులు, స్థానికుల నుంచి విమర్శలు, ప్రజాప్రతినిధుల ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యాల కల్పనకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం కొండపైన దర్శన క్యూకాంప్లెక్స్‌లో వసతుల కల్పన,మొక్కు టెంకాయ సమర్పణకు శాశ్విత స్థలాలు, మెట్ల దారిలో వచ్చే భక్తుల కోసం మార్గ మధ్యలో షెడ్ల నిర్మాణం, అవసరమైన ప్రదేశాల్లో తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలు, ఏటీ ఎం ఏర్పాటు, బస చేసేందుకు దర్శన క్యూకాంప్లెక్స్ ను డార్మెటరీ హాల్‌గా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు ఆరంభించారు.

తీరనున్న భక్తుల కష్టాలు

యాదగిరికొండను దర్శించే భక్తులకు సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూనుకుంది. ఆర్టీసీ బస్సులతో పాటు ఆటోలు సైతం కొండపైకి నడపనుండడంతో రవాణా సమస్యలు తీరినట్లేనని భక్తులు భావిస్తున్నారు. అదేవిధంగా దర్శన క్యూకాంప్లెక్స్‌లో సమస్యలకు పరిష్కారానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీంతో నాలుగు అంతస్థుల్లోని దర్శన క్యూలైన్లలో వెళ్లేందుకు ఇబ్బందులు తగ్గనున్నాయి. కొండకు చేరుకున్న భక్తులకు అవగాహన కల్పించేందుకు సూచిబోర్డులు త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. కొండపైన విష్ణుపుష్కరిణిని నీటితో నింపనుండడంతో పురాతన సంప్రదాయాలకు పూర్వ వైభవం రానుంది. కొండపైన అవసరమైన ప్రాంతాల్లో తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో కొండపైన బస్‌బే వద్ద ఏటీఎం సేవలు త్వరలో ఆరంభంకానున్నాయి.

మొక్కుటెంకాయ సమర్పణకు శాశ్వత స్థలం

యాదగిరికొండకు వచ్చే భక్తులు మొక్కు టెంకాయను సమర్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానాలయ తూర్పు రాజగోపురం ముందున్న బంగారు లోహపు క్యూలైన్లలోనే భక్తులు టెంకాయ మొక్కు చెల్లించుకునేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో గత కొంత కాలంగా నెలకొన్న మొక్కుటెంకాయ సమర్పణ సమస్య తీరనుంది. కాగా వీఐపీ టికెట్ దర్శన భక్తుల కోసం మరో ప్రాంతంలో టెంకాయ సమర్పణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

నేటి నుంచి కొండపైకి ఆటోలు



యాదగిరికొండపైకి ఆదివారం నుంచి ఆటోలను అనుమతించనున్నారు. సుమారు మూడేళ్లుగా కొండపైకి ఆటోలు నిలిచాయి. మొదటి ఘాట్ రోడ్‌లో షిఫ్టుల వారీగా కొండపైకి ఆటోలు నడవనున్నాయి. ఒక్కో షిఫ్టులో 50 ఆటోలు, 25 కొండపైన, 25 కొండకింద ఉండాలని, ఆటో కార్మికులు నియమ నిబంధనలు పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయని, నిరంతరం నిఘా నీడలో ఆటోలు నడవనున్నాయని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా మొదటి ఘాట్‌రోడ్‌లో మధ్యలో స్టాపర్స్ ఏర్పాటుతో పాటు విద్యుత్ స్తంభాల మరమ్మతులు పూర్తి చేశారు.

యాదగిరిక్షేత్రానికి పూర్వ వైభవం



యాదగిరిక్షేతానికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకున్నాం. మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో కొండపైకి ఆటోలు అనుమతించాం. మొక్కుటెంకాయలు సమర్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తాగునీరు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను కల్పిస్తున్నాం. ఏటీఎం, భక్తుల బసకు డార్మెటరీ హాల్ సిద్ధమవుతున్నాయి. భక్తులు సులువుగా ప్రసాదాలు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోనున్నాం. సూచి బోర్డులు ఏర్పాటు చేసేందుకు అధికారులను ఆదేశించాం. దీంతో మిగతా పనులన్నింటినీ త్వరలో పూర్తిచేసి భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తాం.

- బీర్ల ఐలయ్య, ప్రభుత్వ విప్

భక్తుల కోసం డార్మెటరీ హాల్

భక్తులు బస చేసేందుకు డార్మెటరీ హాల్‌ను నాలుగు అంతస్థుల్లోని దర్శన క్యూకాంప్లెక్స్‌లో సిద్ధం చేస్తున్నారు. క్యూకాంప్లెక్స్ పైభాగంలో మూసివేసిన మెట్ల దారిని తిరిగి తెరిచారు. మెట్ల మార్గం పునరుద్ధరణతో పాటు బస చేసే భక్తుల కోసం లాకర్స్, టాయిలెట్స్ సౌకర్యాలను కల్పించనున్నారు. దీంతో కొండపైన నిద్ర మొక్కు తీర్చుకునే భక్తుల కోరిక నెరవేరనుంది.

విశ్వకర్మ పథకంపై అవగాహన కల్పించాలి

కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావ్

సూర్యాపేట(కలెక్టరేట్), ఫిబ్రవరి 10: జిల్లాలో విశ్వకర్మ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో విశ్వకర్మ పథకంపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17న గ్రామసభలు ఏర్పాటుచేసి పథకం ఆవశ్యకతను వివరించాలన్నారు. ఏ కులస్తులైనా చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారు పథకానికి అర్హులన్నారు. ఇంట్లో ఎవరైనా ఉద్యోగస్తులుంటే పథకానికి అనర్హులన్నారు. లబ్ధిదారులకు బ్యాంకులనుంచి రుణాలందించడంతోపాటు వృత్తికి సంబంధించిన నైపుణ్య శిక్షణ ఇచ్చి పనిముట్లను అందించనున్నట్లు తెలిపారు. విశ్వకర్మ పథకంలో కేంద్రం 18రకాల అంశాలకు సంబంధించిన పనులుచేసే వారు అర్హులని సూచించిందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 3,916మంది దరఖాస్తులు చేసుకున్నారని వివరించారు. సమావేశంలో జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, పరిశ్రమల శాఖ జీఎం తిరుపతయ్య, డీపీవో యాదయ్య, ఎల్‌డీఎం బాపూజీ కమిటీ సభ్యులు బొబ్బ భాగ్యారెడ్డి, సలిగంటి వీరేంద్ర, యశ్వంత్, శ్రీచరణ్ పాల్గొన్నారు.

నియోజకవర్గాల్లో పటిష్ట శిక్షణ అందించాలి

సూర్యాపేట(కలెక్టరేట్): జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పటిష్ట శిక్షణ అందించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో నియోజకవర్గస్థాయి మాస్టర్ ట్రైనర్స్‌కి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వద్దన్నారు. మాక్‌పోల్ శిక్షణను సమర్థంగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎల్ఎంటీ రమేష్, పబ్బతి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎఫ్ఎల్‌సీ నిర్వహణ

పార్లమెంట్ ఎన్నికలకోసం ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. కలెక్టరేట్‌లోని ఈవీఎంల గోదాంలో జరుగుతున్న ఈవీఎం ఎఫ్ఎల్‌సీని నోడల్ అధికారి బి.తిలైవి, అదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు కృష్ణయ్య, జగదీశ్వర్‌రెడ్డి, సూర్యనారాయణ, శ్రీనివాసరావు ఉన్నారు.

రాజ్యాంగం, చట్టాలపై అవగాహన


జిల్లాలోని ప్రజలందరూ రాజ్యాంగం, చట్టాలపై అవగాహన పెంపొందించాలని కలెక్టర్ అన్నారు.కలెక్టరేట్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించి మాట్లాడారు. రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులు, చట్టాలపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, టీఎన్‌జీవోస్ ప్రధాన కార్యదర్శి దున్న శ్యాం, సంఘం నాయకులు నరహరి, నర్సింహారావు, రవి, సుధాకర్, నర్సయ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ గ్యాస్ నమోదు పకడ్బందీగా చేపట్టాలి

చివ్వెంల: గ్రామాల్లో సబ్సిడీ గ్యాస్ నమోదు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ వెంకట్రావ్ అన్నారు. మండలకేంద్రంలో గ్యాస్ నమోదును పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. నూరు శాతం సర్వే పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మి, ఎంపీవో గోపి, ఆర్ఐ వెంకటరెడ్డి, కార్యదర్శి రజిని, గ్రామస్తులు, ఖమ్మంపాటి రాము, కృష్ణ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర చరిత్రలోనే మోసపూరిత బడ్జెట్

మాజీ మంత్రి జగదీ‌ష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగదీ‌ష్‌రెడ్డి

సూర్యాపేట(కలెక్టరేట్), ఫిబ్రవరి 10: రాష్ట్ర చరిత్రలోనే కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మోసపూరితమైనదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీ‌ష్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమన బడ్జెట్ అని, ఆరు గ్యారెంటీలను అటకెక్కించే విధంగా ఉందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదని తేలిపోయిందన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి ఐదు నుంచి ఆరు నెలల సమయం ఇవ్వాలని తమ పార్టీ నేత కేసీఆర్ చెప్పారని, లేకుంటే ప్రజల హామీల అమలుపై మాట్లాడేవారమన్నారు. గ్రామాల్లో రైతులు రైతుబంధు గురించి ప్రశ్నిస్తే చెప్పులతో కొట్టండి అని మాట్లాడుతుంటే ప్రశ్నించకుండా ఎలా ఉంటామన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును భుజస్కంధాలపై మోసిన నిరుద్యోగులు, యువతను ప్రభుత్వం నిండా మోసం చేసిందని దుయ్యబట్టారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని తెలిపిన ప్రభుత్వం బడ్జెట్‌లో ఎక్కడా కేటాయింపులు జరపలేదన్నారు. ఏ పథకమైనా బడ్జెట్‌లో ప్రవేశపెడితేనే వస్తాయన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆటోవాలాలకు ఇస్తామన్న రూ.12వేల ప్రస్తావన ఎక్కడా తెలపలేదన్నారు. ఆటో కార్మికులను అవమానించేలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వం పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, గ్రామాల్లోకి వచ్చే ప్రజాప్రతినిధులను ఆరు గ్యారెంటీల అమలుపై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.

ఏ గడ్డకు పోయినా గట్టెక్కలేరు

రాష్ట్ర ప్రయోజనాలకోసం కృష్ణా జలాలపై హక్కును కాపాడుకోవాలన్న సోయిలేని కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డ కాదుకదా ఏ గడ్డకు పోయినా గట్టెక్కలేరని జగదీ‌ష్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కేఆర్ఎంబీలో సంతకాలు పెట్టి అడ్డంగా దొరికిపోయారని ఆరోపించారు. సంతకాలు పెట్టింది మాకు తెలవదనడం సిగ్గుచేటన్నారు. కృష్ణాజలాల విషయంలో ఇంతవరకు కేంద్రాన్ని అడగడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ దొంగతనాలు బయటపెట్టాలనే నల్లగొండ సభకు శ్రీకారం చుట్టామన్నారు. పంచాయితీ కృష్ణా జలాల మీద అయితే కాళేశ్వరం పోవడం ప్రజలను డైవర్ట్ చేయడం కోసమేనని తెలిపారు.

కేసు సజావుగా సాగాలనే..

ఓటుకు నోటు కేసు సజావుగా సాగాలనే మధ్యప్రదేశ్ కోర్టులో కేసు విచారణ జరపాలని కోరినట్లు జగదీ‌ష్‌రెడ్డి తెలిపారు. ఓటుకు నోటు కేసు విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, బోడపర్తి వెంకటేశ్వర్లు, గ్యాదరి బాలమల్లు, పాల్గొన్నారు.

జిల్లాలో పలువురు ఎస్ఐల బదిలీ

సూర్యాపేటక్రైం, ఫిబ్రవరి 10: సూర్యాపేట జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో పని చేస్తున్న ఎస్ఐలను బదిలీ చేస్తూ ఎస్పీ రాహుల్ హెగ్డే బీకే శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.

పలువురు సీఐలుసైతం

జిల్లాలో పనిచేస్తున్న పలువురు సీఐలు బదిలీ అయ్యారు. ఈ మేరకు శనివారం మల్టీజోన్-2 ఐజీ తరుణ్‌జోషి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని నాగారం సీఐగా పని చేస్తున్న కె.శివశంకర్‌ను ఐజీ కార్యాలయానికి, నాగారానికి ఐజీ కార్యాలయంలో వెయింటింగ్‌లో ఉన్న ఇ.రఘువీర్‌రెడ్డిని, కోదాడ రూరల్ సీఐగా పని చేస్తున్న రామకృష్ణారెడ్డిని మునగాల సర్కిల్‌కు, హుజూర్‌నగర్ సీఐగా ఉన్న రామలింగారెడ్డిని జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కు, ఐజీ కార్యాలయంలో ఉన్న చరమందరాజును హుజూర్‌నగర్ సీఐగా, మునగాల సీఐగా ఉన్న వీరరాఘవులను సీసీఎస్ సూర్యాపేటకు బదిలీ చేశారు.

ఎస్ఐ పేరు	ప్రస్తుతం	బదిలీస్థానం
జి.అనిల్‌కుమార్	స్పెషల్ బ్రాంచ్	నడిగూడెం
ఎం.అనిల్‌రెడ్డి	అనంతగిరి	కోదాడ రూరల్
ఎం. నవీన్‌కుమార్	సూర్యాపేట ట్రాఫిక్	అనంతగిరి
అంజిరెడ్డి	వీఆర్	మునగాల
రాంబాబు	కోదాడ ట్రాపిక్	చిలుకూరు
ఎ.రవీందర్	వీఆర్	నేరేడుచర్ల
లక్ష్మీనర్సయ్య	డీసీఆర్‌బీ	పాలకవీడు
యాట సైదులు	సీసీఎస్	గరిడేపల్లి
ముత్తయ్య	వీఆర్	హుజూర్‌నగర్
పరమేష్	నేరేడుచర్ల	మేళ్లచెర్వు
యాదవేంద్రరెడ్డి	కోదాటటౌన్	మోతె
పి.వెంకట్‌రెడ్డి	గరిడేపల్లి	నాగారం
హరికృష్ణ	హుజూర్‌నగర్	స్పెషల్‌బ్రాంచ్
వెంకటేశ్వర్లు	మోతె	డీసీఆర్‌బీ
శ్రీనివాస్	చిలుకూరు	వీఆర్
సాయిరాం	స్పెసల్ బ్రాంచ్	సూర్యాపేట ట్రాఫిక్
మల్లేశం	వీఆర్	కోదాడ ట్రాఫిక్
లోకేష్	మునగాల	సూర్యాపేట వన్‌టౌన్
బాలకృష్ణ	మఠంపల్లి	సూర్యాపేట వన్‌టౌన్
రంజిత్‌రెడ్డి	సీసీఎస్	కోదాట టౌన్
రామాంజనేయులు	కోదాడ టౌన్	మఠంపల్లి
ప్రవీణ్‌కుమార్	సూర్యాపేట వన్‌టౌన్	వీఆర్
విల్సన్	వీఆర్(సూర్యాపేట)	వీఆర్(నల్లగొండ)
నాగేశ్వర్‌రావు	వీఆర్(సూర్యాపేట)	వీఆర్(నల్లగొండ)
సురేష్	మేళ్ళచెర్వు	వీఆర్(సూర్యాపేట)
నగేష్	పీసీఆర్(సూర్యాపేట)	కోదాడటౌన్
లింగం	పాలకవీడు	సీసీఎస్(సూర్యాపేట)
శ్రీకాంత్‌గౌడ్	నార్కట్‌పల్లి	వీఆర్(సూర్యాపేట)
ఎన్.యాదయ్య	వీఆర్(సూర్యాపేట)	యాదాద్రి జోన్

A VI ANAND FANTASY
From the Director of టైగర్

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	వైజయంతి 70 ఎ/సి - నాచారం
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	BR హైటెక్ - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	

ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిపిఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్

GLOBAL CINEMAS LLP

BLASTING BLOCKBUSTER **నేడే చూడండి**



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 150/- 110/- 50/-

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి (టికెట్ ధర : 150/- 100/-) 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ (టికెట్ ధర : 225/-150/- 50/-) 11.15,2.15,6.00,9.00

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 175/- 110/- 50/-) 2.30,9.30	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.15,2.30,6.15,9.45
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ (టికెట్ ధర : 200/-) 8.00,9.00,11.00,12.00, 2.00,5.00,5.20,8.00,11.00	జిపిఎమ్ - మదీనగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.00,12.50,4.10, 6.40,7.30,10.00,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి (టికెట్ ధర : 295/- 350/-) 9.30,12.45,3.55,7.05,10.15	నెక్లెస్ సత్వ - కవాడిగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.50,4.10,6.40,7.30,10.00,10.50	సినిమాస్ - బాలానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట (టికెట్ ధర : 200/- 250/-)	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ (టికెట్ ధర : 200/- 250/-)	సినిమాస్ - చందానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00

GLOBAL CINEMAS LLP

TRUE LOVE TRUE HIT **నేడే చూడండి**



(టికెట్ ధర : 110/- 80/- 50/-

సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,6.00

మల్టీప్లెక్స్ టికెట్ ధర : 150/-

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.50,4.50	ప్రిస్టేజ్ మాల్ - గచ్చిబౌలి 1.15,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,11.00
ప్రసాడ్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.45,5.45,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 1.10,7.45	టివోలి - సికింద్రాబాద్ 1.50,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,4.20	ఎస్2 సోమ - మల్లాపూర్ 1.15,11.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50,7.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.10,10.40	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,4.20	సిసి ప్లానెట్ - కొంపల్లి 1.45,4.40
జిపిఎమ్ - మదీనగూడ 3.50,10.30	సినిమాస్ - బాలానగర్ 2.00,4.20	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,7.30
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.25,7.25	సినిమాస్ - చందానగర్ 2.00,4.20	ఏషియన్ రాధిక - కాప్రా 10.30,1.35
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.20,10.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 7.30pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40,7.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25,7.15	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.30pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.30,7.35	మూవీటైమ్ - అమీర్‌పేట 4.20pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40,4.35,7.20
ఆర్.కె. - బంజారాహిల్స్ 1.30pm	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి 7.00pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,10.35
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 12.50,10.50	ప్రైమ్ మాల్ - సనత్‌నగర్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30,6.20
గలేరియా - పంజాగుట్ట 10.00,7.15	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.35,11.10	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,4.30
ఐకాన్ - హైటెక్‌సిటీ 12.40,10.40	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,4.50	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 4.20,11.00	మంత్రామాల్ - అత్తాపూర్ 1.30,7.50	షా షహెన్‌షా - చింతల్
పివిఆర్ - ముసారాంబాగ్ 4.55,7.35	సుధా - శాలిబండ 10.05,7.25	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.00,10.15
		మూవీమ్యాక్స్ - మౌలాలి 4.45,11.15

జెమిని ఎ/సి - వరంగల్	తిరుమల 70ఎంఎం - ఖమ్మం	జెమిని ఎ/సి - మంచిర్యాల
సిటీ ఎస్2 ఎ/సి - వరంగల్	గీతా 70 - నిజామాబాద్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
శ్రీదేవి ఎ/సి - హన్మకొండ	వేణు 70 - నిజామాబాద్	తిరుమల 70 - సూర్యాపేట
శ్రీనివాస్ ఎ/సి - కరీంనగర్	సినిమాస్ 70 - ఆర్మూర్	విక్టరీ సినీప్లెక్స్ ఎ/సి - మిర్యాలగూడ
తిరుమల - మహబూబ్‌నగర్	విష్ణురాం 70ఎంఎం - కోదాడ	మురళీ సినిమాస్ - రాయచూర్
వెంకటేశ్వర 70 - గద్వాల్	జిహెచ్ఆర్ 70ఎంఎం - కోదాడ	

GEETHA FILM DISTRIBUTERS



MUKTA A2 CINEMAS — RAMAKRISHNA GLITTERATI

AMB CINEMAS GACHHIBOWLI	PRASADS MULTIPLEX NTR GARDENS

PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI |

Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL

MIRAJ CINEMAS: SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI

ASIAN CINEMAS: CINE PLANET - KOMPALLY | M CUBE MALL - ATTAPUR |	AAA CINEMAS AMEERPET
MOVIE TIME: GACHHIBOWLI | AMEERPET | SKY MALL SANATH NAGAR	TIVOLI SECUNDERABAD
INDIRA: VENKATARAMANA COMPLEX - KACHIGUDA	MOVIE MAX AMR MALL - MOULALI

PRIYA THEATRE MALLAPALLI	METRO THEATRE BAHADURPURA	SAI RAJA MUSHEERABAD

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో


ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 10.05,4.00,7.15	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.55,7.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.40	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్		
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.25,7.30	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.30,7.35	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.20,2.45,6.20,9.35
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.40,7.45,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,4.40,7.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.00,1.10,7.25
సిసి ప్లానెట్ - కొంపల్లి		
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,6.30	స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,6.00	లక్ష్మి 70ఎంఎం - కర్మన్‌ఘాట్
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్		ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm
కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	తారకరామ ఎ/సి - కాచిగూడ 8.00,11.15	మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 11.15,6.15
BR హైటెక్ 70 - మాదాపూర్		

జెమిని ఎ/సి - వరంగల్	శ్రీదేవి ఎ/సి - హన్మకొండ	తిరుమల - మహబూబ్‌నగర్	గీతా 70 - నిజామాబాద్

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	

GLOBAL CINEMAS LLP

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

BHAVANI FILMS 9848028739

‘హస్తం’ ఖాతాలోకి కోదాడ

● చైర్‌పర్సన్‌గా ప్రమీల, వైస్ చైర్మన్‌గా కోటేశ్వరరావు ఎంపిక

కోదాడ, జనవరి 27: సూర్యాపేట జిల్లా కోదాడ మునిసిపాలిటీ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ ఖాతాలో చేరిపోయింది. కోదాడ మునిసిపాలిటీలో 35మంది కౌన్సిలర్లు ఉన్నారు. గత నెల 27న చైర్‌పర్సన్ వనపర్తి శిరీష, వైస్ చైర్మన్ వెంపటి పద్మపై అవిశ్వాస తీర్మానం పెట్టగా, 29 మంది కౌన్సిలర్లు చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌కు వ్యతిరేకంగా ఓట్లు వేశారు. దీంతో అవిశ్వాసం నెగ్గినట్లయ్యింది. ఫలితంగా వనపర్తి శిరీష, వెంపటి పద్మలు పదవిని కోల్పోయినట్లు ఆర్డీవో సూర్యనారాయణ తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం సూచనమేరకు ఎన్నికల అధికారి ఆర్డీవో శనివారం చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్ పదవికి విశ్వాస పరీక్ష నిర్వహించారు. పరీక్షకు 29 మంది హాజరుకాగా, ఐదుగురు గైర్హాజరయ్యారు. ఒకరు మృతి చెందారు. కాగా 2వార్డు నుంచి గెలిచిన సామినేని ప్రమీల చైర్‌పర్సన్‌గా, 6వ వార్డు నుంచి గెలిచిన కందుల కోటేశ్వరరావు వైస్ చైర్మన్‌లుగా ఎన్నికల అధికారి ఎన్నిక నిర్వహించారు. హాజరైన 29మంది కౌన్సిలర్లు వారికి అనుకూలంగా ఓటు వేయటంతోపాటు, ఏకగ్రీవంగా ఎన్నుకోవటంతో అధికారికంగా వారి పేర్లను ఆర్డీవో ప్రకటించారు. దీంతో చైర్‌పర్సన్‌గా సామినేని ప్రమీల, వైస్ చైర్మన్‌గా కందుల కోటేశ్వరరావు ఎన్నికయ్యారు.

పార్టీ బలాబలాలు

కోదాడ మునిసిపాలిటీలో 35 వార్డులు ఉన్నాయి. కాగా 2020లో జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి 25 మంది కౌన్సిలర్లు గెలుపుపొందగా, కాంగ్రెసు 8, టీడీపీ ఒకటి, సీపీఐ ఒకటి గెలుచుకున్నాయి. కాగా 25వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ చింతనాగమణి ఇటీవల మృతి చెందగా, ఆపార్టీ నుంచి 24మంది కౌన్సిలర్లు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి చైర్‌పర్సన్‌గా వనపర్తి శిరీష, వైస్ చైర్మన్‌గా వెంపటి పద్మ ఉన్నారు. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు కాంగ్రెసులో చేరారు. దీంతో ఆపార్టీ బలం 24 నుంచి 16కు తగ్గింది. అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్‌కు చెందిన మరో 11మంది కౌన్సిలర్లు కాంగ్రెసు వైపు మొగ్గు చూపటం, ఎన్నికలలో కాంగ్రెసు గెలవటంతో చైర్‌పర్సన్, వైస్‌పర్సన్‌పై అవిశ్వాసానికి కాంగ్రెసు రంగం సిద్ధంచేసింది. ఫలితంగా బీఆర్ఎస్‌కు ఐదుగురు కౌన్సిలర్లు మిగిలారు. శనివారం జరిగిన అవిశ్వాస తీర్మానానికి వారు హాజరుకాలేదు. దీంతో విశ్వాస పరీక్ష నల్లేరు మీద నడకలాగా సాగింది. కొత్తగా ఎంపికైన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లను పలువురు అభినందించారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న చైర్‌పర్సన్ ప్రమీల

హాలియాలో అవిశ్వాసం

హాలియా, ఫిబ్రవరి 10: హాలియా మునిసిపాలిటీ చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, వైస్‌చైర్మన్ నల్లగొండ సుధాకర్‌లపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు శనివారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ హాలియా మునిసిపాలిటీలో డ్రైనేజీ, మంచినీటి సమస్యలు అన్ని వార్డుల్లో ప్రధానంగా ఉన్నాయన్నారు. మునిసిపాలిటీ చైర్‌పర్సన్ వ్యక్తిగత కారణాలతో ఉన్నందున మునిసిపాలిటీలో సమావేశాలు ఏర్పాటు చేయక నాలుగు నెలలైందని అన్నారు. మునిసిపల్ సమావేశాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండి పాలన మొత్తం అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. తక్షణమే చైర్మన్, వైస్‌చైర్మన్లపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో మునిసిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వార్డు కౌన్సిలర్లు యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, అన్నెపాక శ్రీనివాస్, గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, పిల్లి చంద్రకళఅంజనేయులు, ప్రసాద్ నాయక్, తక్కెళ్లపల్లి ఎల్లమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్, తక్కెళ్లపల్లి సైదులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు

పగలు రెక్కీ.. రాత్రి ఇళ్లల్లో దొంగతనాలు

సూర్యాపేటక్రైం, ఫిబ్రవరి 10: పగలు రెక్కీ నిర్వహించి రాత్రి సమయాల్లో ఇళ్లలో దొంగతనాలు చేస్తున్న ఓ పాత నేరస్థుడిని సూర్యాపేట జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే బీకే శనివారం వెల్లడించారు. ఖమ్మంలోని పాండురంగాపురం సమీపంలోని బల్లెపల్లికి చెందిన పెయింటింగ్ పని చేసే సంపటి ఉమాప్రసాద్ శనివారం గతంలో దొంగతనం చేసిన సొమ్ముతో కొనుగోలు చేసిన స్కూటీపై సూర్యాపేటలోని ఎంజీరోడ్డులో గల శ్రీనివాస లాడ్జికి వచ్చాడు. 2017లో దొంగతనాలు చేసి సులువుగా డబ్బు సంపాదించాలని కేరళకు వెళ్లి అక్కడ లాడ్జిల్లో ఉంటూ పోర్ట్ పీఎస్, పెట్టహా పీఎస్ పరిధిలో దొంగతనాలు చేసి పోలీసులకు పట్టుపడ్డాడు. మూడు నెలలు జైలులో ఉన్న తర్వాత బెయిల్‌పైవచ్చాడు. 9 డిసెంబరు 2023 నుంచి దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. సూర్యాపేటలోని శ్రీనివాస లాడ్జిలో ఉంటూ పగటి పూట తాళం వేసిన ఇళ్లను రెక్కీ చేసి రాత్రి సమయంలో కట్టర్ సాయంతో తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి ఇంట్లో భద్రపరుచుకున్న వెండి, బంగారు ఆభరణాలు, నగదు అపహరించి హైద్రాబాద్‌కు వెళ్లి అక్కడ కొంత దాచుకుని మిగిలిన దానిలో అతడి మిత్రులైన ఖమ్మం జిల్లా పువ్వాడ ఉదయ్‌నగర్‌కు చెందిన కారు డ్రైవర్ తెలనాగి మురుగేష్, పాండురంగాపురానికి చెందిన కారు డ్రైవర్ మహ్మద్ అంజద్‌పాష, హైదరాబాద్‌లోని మల్కాజిగిరికి చెందిన విద్యార్థి రోషన్‌కుమార్‌సింగ్‌లకు ఇచ్చేవాడు. వస్తువులను కుదువపెట్టి ఆ డబ్బులతో ఆన్‌లైన్ బెట్టింగ్‌లు ఆడుతూ, విహార యాత్రలు చేస్తూ జల్సాలు చేస్తున్నారు. ఉమాప్రసాద్ సూర్యాపేటలో గతేడాది డిసెంబరు 13వ తేదీన క్రిష్ణాకాలనీ, విద్యానగర్, ఏవీ ఎన్‌క్లేవ్, అంజనాపురికాలనీ, భగత్‌సింగ్‌నగర్ ప్రాంతాల్లో చోరీలకు పాల్పడినట్లు అంగీకరించాడు. అతడి వద్ద లభించిన స్కూటీతో పాటు కొన్ని ఆభరణాలు కూడా సూర్యాపేటలో చోరీ చేసినవి అని తెలిపాడు. చోరీ చేసిన వెండి, బంగారు ఆభరణాలు, విదేశీ నోట్లు, డైమండ్ నక్లెస్ ఖమ్మంలోని తన ఇంట్లో భద్రపరిచినట్లు తెలిపాడు. ఉమాప్రసాద్‌ను తీసుకుని పట్టణ పోలీసులు ఖమ్మంలోని నివాసానికి వెళ్లి మొత్తం 8తులాల బంగారు ఆభరణాలు, 5700 విదేశీ కరెన్సీ, స్కూటీ, బైక్, చోరీలకు ఉపయోగించిన కట్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు.

విద్యార్థినుల జంట ఆత్మహత్యలపై స్పందనేదీ?

● అసెంబ్లీలో ఏ ఒక్కపార్టీ స్పందించక పోవడం సరికాదు ● బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హాస్టల్‌లో వివరాలు తెలుసుకుంటున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

భువనగిరి టౌన్, ఫిబ్రవరి 10: భువనగిరి ఎస్సీ సంక్షేమ హాస్టల్ విద్యార్థినులు భవ్యశ్రీ, వైష్ణవి ఆత్మహత్యలు ప్రభుత్వం చేసిన హత్యేనని, సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో నాటి, నేటి ప్రభుత్వాలు చూపుతున్న వివక్షతోనే దారుణాలు జరుగుతున్నాయని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన జిల్లాకేంద్రంలోని హాస్టల్‌ను పరిశీలించి భవ్యశ్రీ, వైష్ణవి కుటుంబసభ్యులను పరామర్శించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య ఘటనను అసెంబ్లీలో ఏఒక్క పార్టీ సభ్యులు ప్రస్తావించకపోవడం అమానుషమని, ఆ ఇద్దరు బాలికలు పేద, బలహీన వర్గాలకు చెందినవారు కావడంతోనే మృత్యువులోనూ వివక్షకు గురవుతున్నారన్నారు. నాటి దిశ ఘటనపై స్పందించిన ప్రభుత్వం, అధికారులు, సమాజం, మీడియా నేటి భవ్యశ్రీ, వైష్ణవి ఆత్మహత్యలపై ఎందుకు స్పందించడం లేదన్నారు. పాలకులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తమ అక్రమాలు, భూ దందాలకోసం నిధులను దుర్వినియోగం చేస్తూ సంక్షేమ వసతి గృహాల నిర్వహణ, విద్యారంగాన్ని విస్మరిస్తుండడంతో లక్షలాది మంది విద్యార్థులు మానసిక రుగ్మత, అరకొర వసతులతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి మూడు నెలలు గడుస్తున్నా విద్యా, సంక్షేమ శాఖల మంత్రులు లేకపోవడం కాంగ్రెస్ చిత్తశుద్ధిని తెలియజేస్తోందన్నారు. ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకొని తొమ్మిది రోజులు గడుస్తున్నా దర్యాప్తు చేయని ప్రభుత్వం మాత్రం న్యాయం చేయాలని ఆందోళనలు చేసిన అన్ని పార్టీల కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం అమానుషమన్నారు. ప్రజా గొంతుకలను నొక్కి వేయడంలో మాజీ సీఎం కేసీఆర్ అనుసరించిన తీరునే నేటి సీఎం రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్నారనే దానికి కేసుల నమోదే ఉదాహరణ అని అన్నారు. సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ, గురుకుల, పాఠశాలల నిర్వహణ, పక్కా భవనాలు, బిల్లుల విడుదలలో ప్రభుత్వాలు చూపిన వివక్షతను తాళలేకే తాను ఉద్యోగానికి రాజీనామా చేశానని పేర్కొనాడు. విద్యార్థినుల ఆత్మహత్యపై పారదర్శకంగా విచారణ జరిపి దోషులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించి ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. విద్యార్థినుల ఆత్మహత్య ఘటనపై ఈ నెల 12న హైదరాబాద్ సంక్షేమ భవన్ ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. పిల్లల ఆత్మహత్యపై తల్లిదండ్రులకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. అనంతరం హాస్టల్ ప్రాంగణంలోనే విద్యార్థినుల తల్లిదండ్రులను పరామర్శించారు. న్యాయం జరిగే వరకూ బీఎస్పీ పోరాడుతుందని ఓదార్చారు. ఆయన వెంట బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఉప్పల జహంగీర్, నాయకులు ఉన్నారు.

మమ్మల్ని ఎవరూ సంప్రదించడం లేదు : మృతుల తల్లిదండ్రులు

తమ పిల్లలు ఆత్మహత్య చేసుకొని తొమ్మిది రోజులు గడుస్తున్నా ఇంత వరకు ఏ ఒక్క అధికారి మమ్మల్ని సంప్రదించడం లేదని భవ్యశ్రీ తల్లిదండ్రులు కోడి కృష్ణ, లలిత, వైష్ణవి తండ్రి గాదె రాజు ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం భువనగిరికి వచ్చిన వీరు పిల్లలు ఆత్మహత్య చేసుకున్న హాస్టల్ గదిని పరిశీలించి కన్నీరుమున్నీరయ్యారు. న్యాయం చేయాలంటూ డీసీపీ రాజేష్ చంద్రను కలిసేందుకు కార్యాలయానికి వెళ్లగా అతను అందుబాటులో లేరని తెలిపారు. ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం నివేదిక కోసం పట్టణ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అయితే ఎఫ్ఐఆర్ కాపీని ఇదివరకే అందజేశామని, పోస్టుమార్టం రిపోర్టును కోర్టు ద్వారా పొందాలని పోలీసులు సూచించారు. వారివెంట యాదవ సంఘం నాయకులు పుట్ట వీరేష్‌యాదవ్, సురేష్, కొడారి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

యాదాద్రి డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి బదిలీ

భువనగిరి టౌన్: భువనగిరి ఎస్సీ హాస్టల్‌లో ఆత్మహత్యకు పాల్పడిన భవ్యశ్రీ, వైష్ణవి ఉదంతంపై విచారణ చేస్తున్న డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి బదిలీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం శనివారం చేసిన సాధారణ బదిలీల్లో భాగంగా ఆమెను జహీరాబాద్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. దీంతో ఇద్దరు విద్యార్థినుల ఆత్మహత్య విచారణకు తాత్కాలిక బ్రేక్ పడే అవకాశాలు ఉన్నాయి.

ఉత్సాహంగా ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలు





మహిళా జట్ల మధ్య కొనసాగుతున్న పోటీలు

భువనగిరి టౌన్, ఫిబ్రవరి 10 : తెలంగాణ 56వ సీనియర్స్ ఖోఖో ఛాంపియన్‌షిప్ పోటీలు యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు శనివారం మహిళా, పురుషుల జట్లు 14 మ్యాచ్‌లు జరిగాయి. మ్యాచ్‌లను క్రీడాభిమానులు ఉత్కంఠగా వీక్షిస్తూ ప్రోత్సహిస్తున్నారు. సీనియర్ క్రీడాకారులను, అసోసియేషన్ ప్రతినిధులను సత్కరించారు. పోటీల నిర్వాహణ తీరును పలువురు ప్రశంసించారు.

తెలంగాణలోనే తొలి సారిగా

మ్యాట్‌లపై తెలంగాణలోనే తొలిసారిగా భువనగిరిలో రాష్ట్ర స్థాయి ఖోఖో మీట్‌ను నిర్వహిస్తుండడంపై క్రీడాకారులు, కోచ్‌లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో అన్ని స్థాయిల పోటీలు మట్టి గ్రౌండ్లలోనే జరగ్గా, క్రీడాకారుల ప్రాక్టిస్ కూడా స్థానిక గ్రౌండ్లలోనే జరుగుతుండడంతో మ్యాట్‌లపై జరిగే జాతీయస్థాయి టోర్నీలల్లో రాష్ట్ర క్రీడాకారులు ప్రతిభ చూపలేకపోతున్నారని కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తొలిసారిగా మ్యాట్‌లపై నిర్వహించిన తీరు అభినందనీయమని ఇదే తరహాను రాష్ట్రమంతటా కొనసాగించాలని కోరుతున్నారు.

రెండో రోజు మ్యాచ్‌లు ఇలా..

మహిళల విభాగంలో మహబూబ్‌నగర్ జట్టు ఖమ్మంపై 10-8 పాయింట్లు, రంగారెడ్డి జట్టు ఆదిలాబాద్‌పై 8-5, హైదరాబాద్ జట్టు మెదక్‌పై 13-6, నల్లగొండ జట్టు నిజామాబాద్‌పై 9-3, మహబూబ్‌నగర్ జట్టు వరంగల్‌పై 9-1, రంగారెడ్డి జట్టు కరీంనగర్‌పై 13-2, ఖమ్మం జట్టు నిజామాబాద్‌పై 12-11, ఆదిలాబాద్ జట్టు మెదక్‌పై 6-5 పాయింట్ల తేడాతో గెలుపొందాయి. పురుషుల విభాగంలో కరీంనగర్ జట్టు మెదక్‌పై 15-11, వరంగల్ జట్టు నల్లగొండపై 11-10, ఆదిలాబాద్ జట్టు నిజామాబాద్‌పై 15-8, ఖమ్మం జట్టు మహబూబ్‌నగర్‌పై 12-8, వరంగల్ జట్టు హైదరాబాద్‌పై 14-12, కరీంనగర్ జట్టు రంగారెడ్డిపై 15-14 పాయింట్ల తేడాలో తెలుపొందాయి.

నల్లగొండలో రైల్వేట్రాక్‌పై
పసికందు మృతదేహం

● పోలీసుల అదుపులో పాప తండ్రి

నల్లగొండటౌన్, ఫిబ్రవరి 10: అప్పుడే పుట్టిన పసికందు మృతదేహాన్ని రేల్వేట్రాక్‌పై వదిలి వెళ్లిన సంఘటన నల్లగొండ పట్టణ సమీపంలో చోటుచేసుకుంది. రైల్వేపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నార్కట్‌పల్లి మండలం తొండ్లాయి గ్రామానికి చెందిన ఓ గర్భిణి పది రోజుల క్రితం ప్రసవానికి జిల్లా కేంద్ర ఆసుపత్రికి వచ్చింది. శుక్రవారం ఆమె కవలలకు జన్మనిచ్చింది. అందులో ఒక పాప మృతి చెందటంతో సదరు మహిళ భర్త పసికందు మృతదేహాన్ని పానగల్ ఫ్లైఓవర్ బిడ్జి సమీపంలోని ట్రాక్‌పై వదిలివెళ్లిపోయాడు. అయితే ట్రాక్‌మన్ పట్టాలపై పసికందు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. అనంతరం ఆస్పత్రిలో విచారించగా పాప నార్కట్‌పల్లి మండలానికి చెందిన దంపతులకు జన్మించినట్లు గుర్తించారు. ఈ మేరకు పసికందు తండ్రిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు రైల్వే ఎస్‌హెచ్‌వో సాలకమ్మ తెలిపారు.




రైల్వేట్రాక్‌పై పసికందు మృతదేహం

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

● శాలిగౌరారం మండలం పెర్కకొండారంలో ఘటన

శాలిగౌరారం, ఫిబ్రవరి 10: అనుమానాస్పద స్థితిలో ఒక యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన శాలిగౌరారం మండల పెర్కకొండారంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ ఐలయ్య, మృతుడి చంద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పెర్కకొండారం గ్రామానికి చెందని ధర్నెబోయిన రాజు (42) గ్రామంలో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. అతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఒక కుమార్తె వివాహం కాగా, మరో కుమార్తె ఇంటర్ చదువుతుంది. ఇదిలా ఉంటే రాజుకు మానసిక స్థితిగా సరిగా ఉండకపోవడంతో పాటు మద్యానికి బానిసైయ్యాడు. వైద్యులకు సంప్రదించినా రాజు మందులు వేసుకునేందుకు నిరాకరించేవాడు. ద్రావకరూపంలోనైనా ఇవ్వాలని వైద్యుల సూచించారు. ఈ విషయాన్ని రాజు స్నేహితులైన పులగం ధన శేఖర్‌రెడ్డి, నూక గణేష్‌లకు అతని భార్య రమణ తెలియజేసింది. ఎలాగైనా మందులు వేయాలని కోరింది. ఇదిలా ఉంటే రమణ హైదరాబాద్‌లో ఉంటున్న పెద్ద కుమార్తె దగ్గరకు పదిరోజుల క్రితం వెళ్లింది. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు రాజును ధన శేఖర్‌రెడ్డి, గణేష్ కలిసి ఇంటి నుంచి బయటకు తీసుకెళ్లారు. మద్యంలో మందులు కలిసి తాగించారు. దీంతో అతని ఆరోగ్యం క్షీణించడంతో అతడిని నల్లగొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న రాజు శనివారం తెల్లవారుజామున రాజు మృతి చెందారు. ఇదిలా ఉంటే మృతుని తండ్రి చంద్రయ్య తన కోడలికి ధన శేఖర్‌రెడ్డికి వివాహేతర సంబంధం ఉందని, కుమారుడు రాజు మృతికి కోడలు రమణ, పులగం ధనశేఖర్‌రెడ్డి, నూక గణేష్‌లే కారణమని ఆరోపించారు. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడన్న నెపంతో ధన శేఖర్‌రెడ్డి, నూక గణేష్‌తో కలిసి రాజును చంపారని అనుమానం ఉందని, వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఐలయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



రాజు (ఫైల్ ఫొటో)

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

గరిడేపల్లి, ఫిబ్రవరి 10: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యాధికారి కోటాచలం అన్నారు. శనివారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రికార్డులు పరిశీలించారు. కల్మలచెర్వు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని సర్వారం గ్రామంలో జ్వరం కేసులు నమోదు అవుతున్న దృష్ట్యా అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించారు. గ్రామంలో ఇప్పటి వరకు 74మందికి రక్త పరీక్షలు నిర్వహించగా 17మందికి డెంగీగా నిర్ధారణ అయిందన్నారు. గ్రామంలో మురుగు నీటి కాల్వలను వాటర్ ట్యాంక్ గేట్ వాల్వ్యూలను పరిశీలించారు. తాగునీటి పైపులు, డ్రైనేజీల్లో మునిగి ఉండి నీరు కలుషితం కావడం, డ్రైనేజీలలో నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెంది జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. పారిశుధ్యం లోపించిందని చర్యలు తీసుకో వాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సంతోష్‌కుమార్, డాక్టర్ శృతి, మాస్ మీడియా అధికారి అంజయ్యగౌడ్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, హెచ్‌ఈవో రామకృష్ణ, సూపర్‌వైజర్ వెంకటేశ్వర్లు, బాలాజీ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి కోటా చలం కోరారు. శనివారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ పారిశుధ్యం లోపించడం వల్ల వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. గరిడేపల్లి మండలంలోని సర్వారంలో ఇటీవల జ్వరాలతో బాధపడుతున్న వారి రక్త నమూనాలను టీహబ్ సూర్యాపేట ల్యాబ్‌లో పరీక్షించగా దోమల ద్వారా వ్యాప్తిచెందే వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించి వారికి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. మునిసిపాలిటీ అధికారులు, పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేసి స్పెషల్ శానిటైజేషన్, స్పెషల్ డ్రైడే నిర్వహించాలన్నారు. సమావేశంలో అంజయ్యగౌడ్, పద్మ, ఇందిరాల రామకృష్ణ పాల్గొన్నారు.


గరిడేపల్లి : సర్వారంలో వీధులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో కోటాచలం

చిలుకూరు: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని డీఎంహెచ్‌వో కోటాచలం సూచించారు. మండలంలోని నారాయణపురం ఆరోగ్య ఉపకేంద్రాన్ని శనివారం పరిశీలించారు. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రసూతి కాన్పులు ప్రభుత్వ వైద్యశాలలో జరిగేలా జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామాల్లో ఫీవర్ సర్వేలు నిర్వహించాలని, ఉచిత మందులు అందించాలని సూచించారు. ఆయన వెంట సీహెచ్‌వో వినోద్, డాక్టర్ నవ్య, అంజయ్య, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

జ్వరాలతో ఇబ్బందులు పడుతున్న సర్వారం గ్రామస్థులు

గరిడేపల్లి: గరిడేపల్లి మండలంలోని సర్వారం గ్రామస్థులు విష జ్వరాలు, ఒళ్లు నొప్పులు, కీళ్లవాపుతో బాధపడుతున్నారు. డెంగీ జ్వరాలు నమోదవుతున్నాయి. గ్రామంలో పారిశుధ్యం లోపించడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. పది రోజులుగా గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. మండల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బందితో గ్రామంలో ఫాగింగ్ చేసి ప్రతి ఇంటినీ శానిటేషన్ చేయించారు. హెల్త్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సాహితీ మాట్లాడుతూ నెల రోజులుగా గ్రామంలో 17 డెంగీ కేసులు నమోదయ్యాయని, గ్రామంలో సీజనల్ జ్వరాలు రావడంతో వారి నుంచి ముందస్తుగా రక్త నమూనాలు సేకరించి పరీక్షలకు పంపుతున్నట్లు తెలిపారు. గురువారం 16 మందిని పరీక్షించగా, ఒక్కరికి డెంగీ పాజిటివ్ కాగా 15మందికి నెగిటివ్ అని తేలిందన్నారు. శుక్రవారం 11 మంది రక్త నమూనాలు పంపించామని వాటి రిపోర్టు రావాల్సి ఉందన్నారు.

పంటలకు సాగునీరు అందించాలి : ఉత్తమ్


మంత్రి ఉత్తమ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 10: మండల పరిధిలోని యాసంగిలో బావులు, బోర్ల కింద సాగుచేసిన పంటలు, ఎండిపోకుండా ఎత్తిపోతల పథకాల ద్వారా నీరు అందించి పంటలు కాపాడాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు మహాశివరాత్రి జాతరతో పాటు మండలంలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కృష్ణానదిపై గుండ్లపల్లి వద్ద నిర్మించిన ఎత్తిపోతల పథకానికి తాత్కలిక మరమ్మతులు యుద్ధ ప్రాతిపదికన చేసి పంటలను కాపాడాలన్నారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ.50లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్లు శంకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఎంపీటీసీ రామకృష్ణ, సైదేశ్వరరావు, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

దాతలు సహకరించాలి

పాలకవీడు, ఫిబ్రవరి 10: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అన్నివిధాలా సహకరించాలని పాలకవీడు ఎంపీపీ భూక్యా గోపాల్, జడ్పీటీసీ బుజ్జిమోతీలాల్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి కోరారు. మండలంలోని మూడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థుల అల్పాహారానికి ఎంపీపీ గోపాల్ రూ.5వేలు, జడ్పీటీసీ బుజ్జిమోతీలాల్ రూ.5వేలు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుబ్బారావు రూ.5వేలు మొత్తం రూ.15వేలను పాఠశాల హెచ్‌ఎం శ్రీరామ్‌రెడ్డికి అందజేశారు. అదేవిధంగా బొత్తలపాలెం హైస్కూల్‌కు పొలిశెట్టి వెంకటేశ్వర్లు రూ.6వేలు, పాలకవీడు హైస్కూల్‌కు దాత యాదా ఈశ్వరయ్య రూ.6వేలు, హెచ్‌ఎంలు వెంకటేశ్వర్లు, ఉపేందర్‌లకు రూ.12వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కృపానిధి, శ్రీనివాస్, నరేష్, సుంకరి క్రాంతి, రామస్వామి, బంటు మధు తదితరులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 10: నాలుగో తరగతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు జానకి చిన్నవెంకటేశ్వర్లు, కార్యదర్శి పడిసిరి పుల్లయ్య కోరారు. పట్టణంలోని రహదారి బంగ్లాలో శనివారం సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా నందిగామ వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా యర్రగొర్ల నర్సింహ, కోశాధికారిగా కోటేశ్వరరావు, సభ్యులుగా మంగయ్య, వీరబాబు, నాగుల్‌మీరా, కాశయ్య, సైదా ఎన్నికయ్యారు.

'సేవాలాల్ జయంతిని జయప్రదం చేయాలి'

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 10: రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 15న నిర్వహించే సంత్ సేవాలాల్ జయంతిని జయప్రదం చేయాలని బంజారా ఎంప్లాయీస్ సేవాలాల్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి అజయ్‌నాయక్ కోరారు. మండలకేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. సేవాలాల్ జయంతి సందర్భంగా ఈ నెల 15న అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న బంజారా ఉద్యోగులకు ప్రభుత్వం సెలవు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఏవో కృష్ణ సందీప్, ఏఈవో మనోజ్ కుమార్, సంధ్య, పంచాయతీ కార్యదర్శులు శివకుమార్, రమేష్‌నాయక్, రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పోరాటాలు

సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 10: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ పోరాటాలు చేస్తుందని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లాకేంద్రంలోని 22వార్డులో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శనివారం సీపీఐలో చేరారు. కార్యక్రమంలో నాయకులు నిమ్మల ప్రభాకర్, బూర మురళి, వాడపల్లి వెంకన్న, పెండ్రకృష్ణ, నవీన్, వెంకటేష్, నాగరాజు ఉన్నారు.

సూర్యాపేట ఆర్డీవోగా వేణుమాధవరావు

సూర్యాపేట(కలెక్టరేట్), ఫిబ్రవరి 10: సూర్యాపేట ఆర్డీవోగా ఆర్. వేణుమాధవరావును నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. హైద్రాబాద్‌లోని అర్బన్ ల్యాండ్ సీలింగ్ విభాగంలో డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను సూర్యాపేట ఆర్డీవోగా నియమించింది. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న ఆర్డీవో క్రిష్ణయ్యకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు.

సూర్యాపేట అంగన్‌వాడీ ఆయాల కమిటీ ఎన్నిక

సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 10: సూర్యాపేట అంగన్‌వాడీల ఆయాల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా బొల్లెద్దు విజయలక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా తోట దుర్గ, ఉపాధ్యక్షురాలిగా చెరుకు సౌజన్య, సహాయ కార్యదర్శులుగా సంధ్యారాణి, రజియా, రాణి, నాగమణి ఎన్నికయ్యారు. అంగన్‌వాడీ ఆయాలకు కనీస వేతనం అమలుచేయాలని వారు కోరారు.

సేవాలాల్ మహారాజ్ జయంతికి సెలవు ప్రకటించాలి

మఠంపల్లి, ఫిబ్రవరి 10: శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని ఎల్‌హెచ్‌పీఎస్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు మాలోతునాగునాయక్, భూక్యపాండునాయక్, జిల్లా అధ్యక్షుడు మాలోతు బాలు నాయక్ కోరారు. మండలకేంద్రంలో శనివారం జరిగిన వేర్వేరు సమా వేశాల్లో వారు మాట్లాడారు. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటిం చాలని ఎన్నో ఏళ్లుగా పోరాటాలు, వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. సమావేశంలో నాయకులు బిక్షంనాయక్, రవీందర్‌నాయక్, పాండు నాయక్, సాగర్ రంగ, భూక్య శివాజీ, గోవిందునాయక్, నాగరాజు పాల్గొన్నారు.

రేపు రైతు సదస్సు, వ్యవసాయ ప్రదర్శనలు

గరిడేపల్లి, ఫిబ్రవరి 10: మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన్ కేంద్రంలో సోమవారం రైతు సదస్సు వ్యవసాయ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కేవీకే ఇన్‌చార్జి, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డి. నరేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయానికి సంబంధించిన అంశాలపై నమూనాల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ జనరల్(అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్) ఐసీఏఆర్- న్యూఢిల్లీ డాక్టర్ ఉద్దంసింగ్ గౌతం, అటారి హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్ మీరా తదితరులు పాల్గొంటారని తెలిపారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా బాలకృష్ణ

నాగారం, ఫిబ్రవరి 10: ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడిగా అలకుంట్ల బాలకృష్ణ నియమితులయ్యారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మురహరి బుద్దారం హైదరబాద్‌లోని సంఘం కార్యాలయంలో బాలకృష్ణకు నియామక పత్రం అందజేశారు. తన నియామకానికి సహకరించిన సంఘం నాయకులకు బాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

పెన్‌పహడ్, సూర్యాపేటటౌన్, హుజూర్‌నగర్, ఫిబ్రవరి 10 : దేశవ్యాప్తంగా ఈ నెల 16న నిర్వహించే సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. పెన్‌పహడ్‌లో గ్రామ పంచాయతీ కార్మికులతో కలిసి మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులకు నెలకు రూ.21 వేల వేతనం ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు మట్టయ్య, లింగమ్మ, వెంకటమ్మ, ఎల్లమ్మ, నర్సయ్య, వీరస్వామి పాల్గొన్నారు. 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు కోరారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు వెంపటి గురూజీ, దరావత్ శివరాంనాయక్, యాదగిరి, నాగు, లింగయ్య, రవి, మచ్చు, లావూరి శ్రీనివాస్, వెంకన్న, సైదులు, శ్రీను పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్‌లో దేశవ్యాప్త సమ్మె వాల్ పోస్టర్‌లను ఆర్టీసీ జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల సుధాకర్, సైదులు, రవికుమార్, లక్ష్మయ్య, వేల్పుల వెంకన్న, భాస్కర్, మల్లయ్య, అంజయ్య, సైదులు, చైతన్య, బేగం, యాకమ్మ, ఎల్లయ్య, పాల్గొన్నారు. హుజూర్‌నగర్‌లో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడారు. మోదీ ప్రభుత్వం ముఖ్యంగా కార్మికులను అణచివేసి కార్పొరేట్ రంగానికి అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో గజ్జి ప్రభాకర్, ముత్తినేని వెంకటేశ్వరరరావు, కామిశెట్టి శేషగిరిరావు, చిన్నం శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, ఎస్‌కె చిన్నబాబు, జానిమియా, జానీపాషా, ఇందిరాల వెంకటేశ్వర్లు, గోపి, వీరస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు. హుజూర్‌నగర్‌లో జరిగిన సమావేశంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శీతల రోషపతి మాట్లాడారు. సమావేశంలో పొలిశెట్టి నర్సింహారావు, కోటేశ్వరరావు, వెంకన్న పాల్గొన్నారు.

సాగర్ ఆయకట్టును ఎడారిగా మార్చేందుకు కుట్ర

హుజూర్‌నగర్ రూరల్, ఫిబ్రవరి 10: సాగర్ ఆయకట్టును ఎడారిగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాజీ ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, చంటి క్రాంతికిరణ్ కోరారు. శనివారం పట్టణంలో బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కృష్ణాజలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంభిస్తుందన్నారు. ఈ నెల 13న నల్లగొండలో నిర్వహించనున్న కేసీఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలని సాగర్ ఆయకట్టును ఎడారిగా మార్చేందుకు, రైతులకు అన్యాయం చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. సమావేశంలో కొప్పుల సైదిరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, అమర్‌గౌడ్, ఉపేందర్‌యాదవ్, రంగాచారి, ముల్కలపల్లి రాంబాబు, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, జయబాబు, షేక్ ఆలీ పాషా, అప్పిరెడ్డి, తోట బిక్షం, కడియ శ్రీనివాస్‌రెడ్డి, మీసాల కిరణ్‌కుమార్, యర్రంశెట్టి పిచ్చయ్య, సారెడ్డి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మద్దిరాల: నల్లగొండలో ఈ నెల 13న బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభకు తరలిరావాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ. రజాక్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి కొమ్ముకాస్తూ తెలంగాణ రైతుల నోట్ల మట్టి కొట్టడానికి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించిందన్నారు. సమావేశంలో నాయకులు బెజ్జంకి శ్రీరాంరెడ్డి, దుగ్యాల రవీందర్‌రావు, సూరినేని నర్సింహ్మారావు, గుడ్ల వెంకన్న, మారెల్లి యాకయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకన్న, కొమరయ్య, మల్లు కళింగరెడ్డి, ఫరీద్, జిలకర చంద్రమౌళి, నర్సయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, కాంత్రికిరణ్

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి : గుమ్మడి

నేరేడుచర్ల, ఫిబ్రవరి10: నేరేడుచర్లలో బైపాస్ రోడ్డు వెంట ఉన్న ప్రభుత్వ స్థలాలల్లో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోసినపల్లి వెంకటేశ్వరావు, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్‌లు డిమాండ్ చేశారు. శనివారం నేరేడుచర్ల ప్రధాన కూడలి వద్ద డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో నిరుపేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ సమస్యలను పరిష్కరించక పోతే అధికారులు తొలగించిన స్థలంలోనే మళ్లీ గుడిసెలు వేస్తామని హెచ్చరించారు. సర్వే నెంబర్ 243, 244 లో గల ప్రభుత్వ భూములలో గుడిసెలు వేస్తే ఆ పేదలపై కేసులు పెట్టారని, ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినహామీ ప్రకారం అర్హులైన ప్రతి పేదవాడికి 126 గజాల ఇంటి స్థలం కేటాయించి, రూ. 5లక్షలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని, అభివృద్ధి పనులపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలన్నారు. కార్యక్రమంలో పీడీయస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్, డివిజన్ కన్వీనర్ పల్లయ్య, నాయకులు కరుణాకర్, సయ్యద్, సత్యక్క, పావని, మరియమ్మ, గోపి, మాలాంబి, లక్ష్మి, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

న్యాయం జరగలేదని పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన

● పెట్రోల్‌తో ఆత్మహత్యాయత్నం చేసుకునే ప్రయత్నం ● పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేసిన వ్యక్తి పై కేసు నమోదు

మునగాల, ఫిబ్రవరి 10: న్యాయం జరగలేదని ఆగ్రహించిన ఓ వ్యక్తి కుటుంబంతో పోలీస్‌స్టేషన్ ఎదుట పెట్రోల్‌తో ఆత్మహత్యాయత్నం ప్రయత్నం చేశారు. ఎస్ఐ పి. లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని కృష్ణానగర్ గ్రామానికి చెందిన గుడ్లపల్లి సైదిరెడ్డి, అదే గ్రామానికి చెందిన ఓ వివాహితను దూషించారు. దీంతో సైదిరెడ్డి పై దాడి చేశారు. తనపై పాత కక్షలతో దాడి చేశారని ఈ విషయం పై ఐదు రోజుల క్రితం సైదిరెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పక్షపాతం వహించకుండా విచారణ చేసి ఇరు వర్గాల పై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. దాడికి సంబంధం లేని వారి పై కూడా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాడని, ఇతనికి పై గతంలో కూడా కేసు నమోదు చేశామని తెలిపారు. కావాలనే సైదిరెడ్డి ఆందోళన చేశారని, కారణం లేకుండా అందోళ చేసినందుకు మరో కేసు నమోదు చేశామని తెలిపారు.


పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న సైదిరెడ్డి, భార్య

మునిసిపల్ బిల్ కలెక్టర్‌పై కౌన్సిలర్ భర్త దాడి


నిరసన తెలుపుతున్న మునిసిపల్ సిబ్బంది

సూర్యాపేటటౌన్, ఫిబ్రవరి 10: విధుల్లో ఉన్న మునిసిపల్ బిల్ కలెక్టర్‌పై కౌన్సిలర్ భర్త చేయిచేసుకున్నాడు. ఈ సంఘటన సూర్యాపేట మునిసపల్ పరిధిలోని 7వవార్డులో శనివారం జరిగింది. బిల్‌కలెక్టర్ చెప్పిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం 7గంటల ప్రాంతంలో మునిసిపల్ ఆర్వో జ్ఞానేశ్వరి ఆదేశాల మేరకు 7వార్డులో గృహజ్యోతి పథకంపై కార్యక్రమం నిర్వహించాలని బిల్‌కలెక్టర్ జానీమియాకు సమాచారం ఇచ్చారు. మునిసిపల్, అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి 7వార్డులోని ఎరుకల బజార్‌కు వెళ్లారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన స్థానిక కౌన్సిలర్ కుంభం రేణుకను బిల్ కలెక్టర్ తెలియక, గుర్తించకపోవడంతో నమస్తే చేయలేదు. ఇదే విషయమై మునిసిపల్ కమిషనర్ రామాంజులరెడ్డికి కౌన్సిలర్ భర్త రాజేందర్ ఫోన్ చేసి కనీసం నమస్తే కూడా పెట్టడంలేదని తెలిపాడు. అదే సమయంలో అక్కడికి వచ్చిన ఆర్వో జ్ఞానేశ్వరిని సైతం దూర్భషలాడాడు. కమిషనర్ బిల్ కలెక్టర్‌ను మునిసిపల్ కార్యాలయానికి పిలిపించి నమస్తే చేయకపోవడం తప్పని మందలించడంతో కౌన్సిలర్ తనకు తెలియదని ఈ రోజు మాత్రమే అక్కడికి వెళ్లానని, వార్డుకు సంబంధించిన ఆఫీ సర్ సెలవుల్లో ఉండడంతో తాను వెళ్లాల్సి వచ్చిందని కమిషనర్‌కు వివరించాడు. సాయంత్రం 3గంటల సమయంలో కౌన్సిలర్‌కు క్షమాపణ చెప్పేందుకు బిల్ కలెక్టర్ 7వ వార్డుకు వెళ్లాడు. అక్కడ ఉన్న కౌన్సిలర్ భర్త బిల్‌కలెక్టర్‌ను గమనించి ఇక్కడికి ఎందుకువచ్చావని దగ్గరకు వచ్చి చేయిచేసుకున్నాడు. అక్కడే ఉన్న మునిసిపల్ ఆర్వోను సైతం దుర్భాషలాడాడు.

మునిసిపల్ సిబ్బందిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

సిబ్బందిపై దాడి చేసిన కౌన్సిలర్ భర్తపై చర్యలు తీసుకోవాలని మునిసిపల్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. మునిసిపల్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపారు. గృహజ్యోతి పథకం అమలులో భాగంగా దరఖాస్తులను లిస్ట్ ప్రకారం సర్వే నిర్వహిస్తున్నామని, గ్యాస్‌బుక్ నెంబర్‌లను సరిచేసేందుకు విధి నిర్వహణలో ఉన్నామని తెలిపారు. మునిసిపల్ సిబ్బంది ప్రజాప్రతినిధులను ఏనాడు అగౌరవపర్చలేదని తెలిపారు. విధుల్లో ఉన్న బిల్ కలెక్టర్ జానీమియాపై 7వవార్డు కౌన్సిలర్ భర్త కుంభం రాజేందర్ దాడి చేయడం దారుణమన్నారు. దాడికి పాల్పడిన కుంభం రాజేందర్‌పై పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది సేవలు విలువైనవి : ఎస్పీ

సూర్యాపేటక్రైం, ఫిబ్రవరి 10: పోలీస్‌శాఖలో ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది సేవలు విలువైనవని ఎస్పీ రాహుల్‌హెగ్డే బీకే అన్నారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందితో జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. సిబ్బంది ఆరోగ్యంగా ఉండాలని, కుటుంబాలకు సమయం కేటాయించాలన్నారు. విధుల్లో నైపుణ్యం కోసం ప్రతి ఏడాది శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, ఏఆర్ ఏఎస్పీ జనార్దన్‌రెడ్డి, డీఎస్పీలు నాగభూషణం, రవి, శ్రీనివాసరావు, ఆర్ఐ నారాయణరాజు, సీఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రాంచందర్‌గౌడ్, ఏవో సురేష్ పాల్గొన్నారు. జిల్లా పోలీస్ శాఖలో వాసన పసిగట్టి నిందితులను గుర్తించడం కోసం ఉపయోగించే పోలీస్ శునకం జ్యోతి శనివారం మృతిచెందింది. దానికి ఏఆర్ అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి, ఆర్ఐ నారాయణరాజు ఆధ్వర్యంలో పాత పోలీస్ కార్యాలయంలో అంత్యక్రియలు నిర్వహించారు.

జవహర్ నవోదయ పరీక్షకు 1781మంది హాజరు

భానుపురి, ఫిబ్రవరి 10: జిల్లాలో శనివారం నిర్వహించిన 2024-25 సంవత్సరం జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షకు(ఇంటర్ ప్రథమ సంవత్సరానికి) 1781మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా పరీశీలకులు నాగభూషణం, డీఈవో అశోక్ తెలిపారు. 345మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

జిల్లా ఉద్యానవన శాఖాధికారి బాధ్యతల స్వీకరణ

సూర్యాపేట(కలెక్టరేట్), ఫిబ్రవరి 10: జిల్లా ఉద్యానవన శాఖాధికారిగా తీగల నాగయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలో ఉద్యానవన పంటలు ఎక్కువగా సాగయ్యే విధంగా కృషిచేస్తామన్నారు. పథకాలను లబ్ధిదారులకు అందించడంలో కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. అనతరం ఆయన కలెక్టర్ వెంకట్రావ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా వచ్చిన నాగయ్యకు ఆ శాఖ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.

బీజేపీ సీనియర్ నాయకుడు క్రిష్ణయ్య మృతి

కోదాడ రూరల్, ఫిబ్రవరి 10: మండలంలోని తమ్మర గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు కోమటి క్రిష్ణయ్య(78) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. కొంతకాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. క్రిష్ణయ్య చిన్నతనం నుంచే ఆర్ఎస్ఎస్‌లో శిక్షణ పూర్తిచేసుకుని భారతీయ జనసంఘ్ పార్టీలో చేరి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం గడిపారు. 1978లో జనతా పార్టీలో చేరారు. తర్వాత బీజేపీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు బీజేపీలోనే కొనసాగారు. క్రిష్ణయ్య మృతిపట్ల ఆ పార్టీ నాయకులు కనగాల వెంకట్రామయ్య, మంత్రిప్రగడ శ్రీధర్‌రావు, నూనె సులోచన, కనగాల నారాయణ, కర్నాటి కిషన్, ఎన్.శ్రీనివాసరావు, వంగవీటి శ్రీనివాసరావు, రాంబాబు సంతాపం తెలిపారు.

సంక్షిప్త సమాచారం...

నేరేడుచర్ల: నేరేడుచర్ల పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు కందిబండ వాసంతి స్థానిక వృద్ధాశ్రమానికి శనివారం బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు. కందిబండ వాసంతి హరిప్రసాద్ దంపతుల అల్లుడు రాచర్ల సతీష్ పుట్టిన రోజు సందర్భంగా సేవా కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాసరావు, గరిణె అరుణకుమారి, గరిణె రాధిక, ఊట్కూరి నటరాజు, గజ్జల కోటేశ్వరావు, ఈగా భాగ్యలక్ష్మి, కట్టమూరి విజయ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: మంత్రి ఉత్తమ్ సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ఎంపీపీ భూక్యా గోపాల్, జడ్పీటీసీ మాలోత్ బుజ్జిమోతీలాల్ అన్నారు. శనివారం గుండ్లపాడులో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మహ్మద్ వాజిద్, వీరనారాయణ, మట్టయ్య, కోటేశ్వరరావు, ఇస్మాయిల్, చోటి, నాగయ్య, దర్గా, అనిల్ ఉన్నారు.

మఠంపల్లి: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యమంజూనాయక్ అన్నారు. అనారోగ్యానికి గురై ఇంటివద్ద చికిత్స పొందుతున్న మండలంలోని మంచ్యాతండా గ్రామానికి చెందిన కార్యకర్త రూపావత్ మంగ్తానాయక్ పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శౌరినాయక్, నాయకులు ధీరవత్‌నవీన్‌నాయక్ ఉన్నారు.

మద్దిరాల: ఉపాధి కూలీలకు పనులు వెంటనే ప్రారంభించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు అన్నారు. మండలంలోని జికొత్తపల్లిలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పనులు లేక సుదూర ప్రాంతాలకు ఆటోల మీద వలసలు పోతున్నారన్నారు. కూలీలకు రోజుకు రూ.600కూలీ చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సోమపంగు జానయ్య, కల్లెపల్లి భాస్కర్, రామకృష్ణారెడ్డి, జంపాల స్వరాజ్యం, రాంమూర్తి, ఈదయ్య పాల్గొన్నారు.

మద్దిరాల: కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్‌కు భువనగిరి ఎంపీ టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిదిలోని చందుపట్ల గ్రామంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, జ్ఞానేష్‌రెడ్డి, శ్రీనివాస్, ముత్తయ్య, లింగారెడ్డి, వెంకన్న, సోమయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: తహసీల్దార్ నాగార్జునరెడ్డి, కౌన్సిలర్ కస్తాల శ్రావణ్ లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఆడపిల్లల తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

మేళ్లచెర్వు: సూర్య భగవానుడుకి అత్యంత ప్రీతిపరమైన మాఘ మాసంలో లోక కల్యాణార్థం మహాసౌర్యయాగం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీమాత చారిట్రబుల్ ట్రస్టు అని త్రిశక్త్యాత్మక చండీపీఠం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం నుంచి నెలరోజుల పాటు ప్రతి రోజు సూర్యనమస్కారాలతో పాటు హోమాలు నిర్వహిస్తామని మహాసౌరయాగంలో పాల్గొన్ని యాగఫలం పొందాలని నిర్వాహకులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, యాతావాకిల బానుకిరణ్ శర్మ, సాయి గోపాలశర్మ తెలిపారు.

అర్వపల్లి: మండలం తిమ్మాపురం సమీపంలో గల శ్రీఅఖండ జ్యోతి స్వరూప శ్రీసూర్యనారాయణ క్షేత్రంలో కేంద్రానికి చెందిన విద్యభారతి హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నంద్యాల నరేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ స్వాతి, ఉపాధ్యాయులు సోమయ్య, రమేష్, స్వప్న, రజిత, శిరీష, నాగలక్ష్మి పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండలంలోని పొనుగోడు గ్రామంలో గల చారిత్రాత్మక వేణుగోపాల స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి నియామకానికి నేటి ఉంచి 20 రోజుల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఉప కమిషనర్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ హైదరాబాద్ ఉత్వర్వులు జారీ చేసినట్లు ఆలయ మేనేజర్ నర్సింహాచార్యులు తెలిపారు. ఆసక్తి గలవారు, ఆధ్యాత్మిక భావంతో సేవలందించేవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఆత్మకూర్(ఎస్): మండలకేంద్రంలో ఉన్న శివాలయంలో దీక్షలో ఉన్న శివమాలధారులకు మేడి ఫౌండేషన్ చైర్మన్ మేడి కృష్ణ అన్నదానం చేశారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నగిరే పర్వతాలు, పండు, శ్రీను, బొడ్డు మల్లూర్, స్వాములు జలగం మల్లయ్య, ఉపేందర్, శ్రీ శైలం, సందీప్, నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాగారం: మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన శిగ సాహితి అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స కోసం చేరారు. సాహితి వైద్య ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి విన్నవించగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.1,25,000ల ఎల్‌వోసిని మంజూరు చేయించారు. శనివారం హైదరబాద్‌లో ఎమ్మెల్యే నివాసంలో సీఎం రిలీఫ్ ఎల్‌వోసి పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పానుగంటి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

మునగాల రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తూ బడ్జెట్‌లో రూ. 8వేల కోట్లు కేటాయించడం హర్షనీయమని బీసీ సంఘం నాయకులు రాయల కృష్ణ అన్నారు. సీఎం రేవంత్, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెలలోనే బీసీలకు పెద్ద పీట వేస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం హర్షినీయమన్నారు.

హుజూర్‌నగర్: మంచినీటి ఎద్దడి నివారణకు కృషిచేయాలని ఎంపీపీ గూడెపు శ్రీనివాసు కోరారు. మండల పరిధిలోని అమరవరంలో నీటి ఎద్దడిని నివారించేందుకు శనివారం మంచినీటి బోరు పనులు ప్రారంభించారు. గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామస్తులు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఎస్‌ఓ మోహన్‌బాబు, ప్రత్యేక అధికారి, ఎంపీడీఓ లావణ్య, కర్నాటి వీరనాగిరెడ్డి, కవిత తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మండలంలోని తిమ్మాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి వీరారెడ్డి రూ.5వేల విలువ గల డ్రమ్ములు అందజేశారు. అభివృద్ధి కమిటీ సభ్యులు రత్నం లక్ష్మాజీ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరూ పాఠశాల అభివృద్ధి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం స్నేహాలత, పాల్లెలి సురేష్, జీడీ వీరస్వామి, బీరవోలు వాసుదేవరెడ్డి, వేములకొండ ఉప్పలయ్య, కోటిరెడ్డి, కొణతం కర్నాకర్‌రెడ్డి, ఈదూనూరు సంతోష్, మద్ది లింగరాజు పాల్గొన్నారు.